


# మేనల్లుడు

శ్రీ కె. వి. యల్. కాంతారావు

"ఏమండీ, లేవరూ,"

"........."

"మిమ్మల్నే, యిక లేవండీ,"

"లేస్తున్నా, తొందర పడతావేం, యీ కాగితాలు వ్రాసి వస్తా,"

"ఎప్పుడూ కాగితాలే, తొందరగా రండి, చాలా పొద్దుపోయింది;"

ఆవూరి తాలూకా ఆఫీసులో ఆనందారావు ఒక గుమాస్తా ఉద్యోగం సంపాయించాడు ఎన్నో రోజులు కష్టపడి. అయితే యింకా పర్మినెంటు కాలేదు లెండి. అతనికి పితార్జితపు ఆస్తి కొద్దో గొప్పో వుంది. యింకా చరాస్తి కూడా వుంది. అతని చిన్నతనంలోనే తల్లీ తండ్రీ యిద్దరు చనిపోయారు. చనిపోయినప్పటి నుంచి మేనమామకి కొడుకులు లేకపోవడం వల్ల యితన్నే గారాబంగా ఎంతో ప్రేమగా పెంచాడు. తన స్వంత డబ్బు ఖర్చుపెట్టి బి. యే దాకా చెప్పించాడు. చెప్పినందుకు వృధా పోకుండా తాలూకాలో ఉద్యోగం కూడా తంటాలుపడి సంపాయించి పెట్టాడు మేనల్లుడికి.

నాగేశ్వరరావుగారికి ఒక్కతే కూతురు. ఒక్క కూతురు కావడంచేత గారాబంగా పెంచాడు. మేనల్లుడిని కూడా సమత్వంగానే చూస్తూ; పుత్రుడు భావంలో పెంచాడు. పాపం ఆయనకి భార్యా పోయింది. యీ పిల్లలకు ఏం లోటు కలుగుతుందో అని రెండో పెళ్ళి చేసుకోకుండా వున్నాడు. ఆయన చాలా భాగ్యవంతుడే. సాలుకి అయిదారువేల రూపాయలు వచ్చే యిరువు వున్నది. ఆ వూళ్లోనే రెండంతస్తుల మేడ కూడా వున్నది. ఆనందరావు ఆస్తి కూడా యీయనగారే చూస్తూ వున్నాడు. ఏమి హెచ్చు తగ్గులు లేకుండా. మేనల్లుడి డబ్బు కూడా నిల్వ

చేశాడు. పరాయి సంబంధం ఎందుకని తన కూతుర్నే మేనల్లుడికి యిచ్చి చేశాడు.

సాయంకాలం 5 గం. లు అయింది. చాలా శ్రమపడిన వాని తెల్ల మొహంమీద చమట తుడుచుకుంటూ తాలూకానించి యింటికి వస్తూన్నాడు ఆనందరావు, 10 గంటలనుంచి పనిచేసి. మనిషిని చూస్తే అప్పుడు ఏమి ఉషారు లేనట్లుంది. అప్పుడే మిటి ఎప్పుడూ ంతే. ఆనందరావు పొడుగుగాను, సన్నగా వుంటాడు. షుమారు 25 సంవత్సరాలుంటాయి. మనిషి ఎప్పుడూ ఏదో అది ఒక రకంగా ఉంటాడు. మన ధోరణి. మన కథ వుండదు. పిచ్చివాని వల్లె వుంటాడు. అతనా ఫీసు ఏమె, ఆతనేమె, అంతే. యితన్ని చూస్తే భార్యాకి అదోరకమైన ప్రేమ, చిన్నప్పటినుంచి సాధారణంగా Educate and young menని చూశివుండదు కాబట్టి. మన ఆనందరావు మనస్సు నిశ్చలత లేదు. ఎప్పుడో ఏవో కాగితాలు యింటి దగ్గర కూడా వ్రాస్తూనే వుంటాడు. పాపం అమాయకుణ్ణి చేశి ఆఫీసులో పని అంతా ఇతని నెత్తిమీదే రుద్దుతారల్లె వుంది తక్కిన గుమాస్తాలు యిది భార్యాకు సరిపడదు. ఎప్పుడూ సరదాగా వుండా లంటుంది. కాని వినిపించుకోడు. పూర్వకాలపు మనిషల్లె ఉంటాడు.

ఆ రోజు సాయంకాలం సుశీల వాకిట్లో కూర్చుంది; షోకుగా, నవీన పద్ధతులలో తయారై మనిషిమటుకు చాలా సరదాగల పిల్ల, 19 సంవత్సరాలుంటాయి. బొద్దుగా అంతలావుగాను, అంత సన్నగాను ఉండకుండా ఒకమోస్తరుగా వుంటుంది. లేత గులాబి వర్ణంగా వుంటుంది. వాకిట్లో కూర్చునివుంది సర్వాలంకారములతో. వీధితలుపు చప్పుడైంది. వెళ్లి తలుపుతీశింది. ప్రత్యక్షం భర్త ఆనందరావు, చేతిలో కట్టతో. సుశీల చేతిలోకట్ట అందుకుని (తలుపు వేశి లోపలికి వచ్చినతర్వాత)

సుశీ:-యీ కట్ట ఏమిటండీ",

భర్త:-"ఆఫీసు కాగితాలు," (ముందరికినడుస్తూ)

భార్యా:-"కాగితాలు ఎప్పుడూ యింటికి ఎందుకండీ తెస్తారు? ఏమిటో తీరికలేకుండా ఎప్పుడూ వ్రాస్తూనే వుంటారు. మీ వక్కరికే అంతపని వుందా, అండీ?

భర్త:-"ఏమిటనుకున్నావు, నిమాదిరిగా వంట చెయ్యటం అనుకున్నావా?"

భార్యా:-"మరి మనయింటి ఎదురుగా వున్నాయనకు యింత వ్రాత ఉండదా? ఆయన యింటిదగ్గర ఏమీవ్రాయను వ్రాయడే."

భర్త:-"తనపని అంతా యితర్లమీద, రుద్దుతూ వుంటే సరి."

భార్యా:-"అయితే యిప్పుడు అందరిపని మీకు యిస్తారేమిటి?"

(తనలో) "అయ్యో తెలివీ, తెలివి, బాగునే వుంది" అంది పెదిమలు విరుస్తూ నీళ్లతో చెంబు తెచ్చి యిస్తుంది కాళ్లుచేతులు కడుక్కోడానికి.

రాత్రి 8 గంటలయింది. భోజనంచేశి కుర్చీలో కూర్చున్నాడు ఆనందరావు ఆఫీసు కాగితాలు వ్రాసుకుంటూ. అప్పుడే భోంచేసి యిల్లంతా సర్దుకుని, మంచి చీరే సింగారించుకుని వచ్చి భర్త పక్కన కుర్చీలో కూర్చుంది సుశీల ఒక పావుగంటసేపు కూర్చుని ఆవులిస్తూ.

"ఎంతసేపండీ యీ వ్రాత, చాలా పొద్దుపోయింది,"

"..............."

"ఏమండీ, చాలించండి,"

"ఏమిటి"

"వ్రాతచాల్లెండీ, ప్రొద్దుపోయింది, పొద్దుటి నుంచీ వ్రాశివ్రాశి దుంపతెగి రాత్రిళ్లుకూడా కాస్త విశ్రమించకూడదు",

"అయిపోయింది వస్తున్నా"

సుశీల ఒక అరగంట ఏమి మాట్లాడకుండా కూర్చుంది. అప్పటికీ లేవలేదు. విసుగెత్తిపోయింది. కూర్చోలేక పోయింది. అటుయిటు కదుల్తూ చప్పిడి చేస్తోంది ఆనందరావుకు వినబడేటట్లు. ఎంత ఏం చేశినా భర్త మనస్సు చలించలా. సుశీల ఆవలిస్తోంది చిటికలు వేస్తూ. ఎంతో గోలచేస్తోంది పైకి కనబడ నివ్వకుండా భర్తను తీసుకు వెళదామని. కాని, ఏంచేశిన అతని ధోరణి చివరకి సుశీలకు ఒళ్లుమండింది.

"లేవరూ"

"........"

"మిమ్మల్నే నండీ" అని అంది అధికార భావంగా, కోపంగా.

"అయిపోయింది, యీనాలుగు వ్రాశి స్తాను."

"అయితే యిప్పుడు లేవరన్న మాటే" అంది కఠినంగా.

ఆనందరావు మాట్లాడకుండా తల వంచుకుని తన పని చూస్కుంటున్నాడు, విని వినిపించుకోనట్లు. చరాచరా త్రోవలో అక్కడవున్న బల్ల చూడకుండా తన్ని వెళ్ళిపోయి తన పక్కమీద పడుకుంది. ఆ బల్ల కదిలి తనకు పని భంగమైన మరల సద్దుకుని వ్రాసుకుంటున్నాడు భర్త.

ఇప్పుడు సుశీలకు భర్తమీద యీర్ష్యారాగం ఏర్పడ్డది ఆమె మనస్సు చలించి పోయింది. కఠినత దాల్చింది రూపం. సుశీల మనస్సులో ఆనందరావుకు తావు లేకుండా చేశేశింది. తన హృదయములో నుంచి భర్తమీద యిదివరకు వున్న అనురాగం అంతయు తన నిష్కల్మషమైన మనస్సులో నుండి కృంగిటి వేళ్లతో సహాపెగల్చివేసిన ట్లయింది ఆమెకు యిప్పుడు ఆమెయొక్క ఆంతరంగిక భర్త ఎవరా? అని ఆలోచించుకుంది పక్కమీద పడుకుని. ఆనంద రావా? కాదు. పక్కతికి సుశీలయొక్క భర్త ఆనందరావు.

* * *

రెండు సంవత్సరాలు ఎట్లాగో తన జీవితంమీద అయిష్టతోనే జరిపింది సుశీల. యిక భరించలేక పోయింది. తన నిర్మలమైన మనస్సులో నుంచి వచ్చే మన్మథ బాణములను యింకో పరపురుషుని మీదికి ప్రయోగం చేద్దామా? అని ఆలోచించింది. అప్పుడు మనస్సులో ఎన్నో ఊహలు బయలుదేరినయి. ఆ ఊహాలు అన్ని ఆలోచించుకుంటే ఆమె గుండె పగిలి పోయినట్లయింది. ఎందువలన? సంఘం వుంది పెద్ద పులి. తనను కులంలోంచి వేలేస్తుంది సంఘం. పైగా అవమానం. అన్ని ఆలోంచుకుంది సుశీల. ఒక్కటే నిర్భయం అయిపోయింది. నిరీక్షించింది తన ఆఖరు రోజు వర్కు. ఎల్లప్పుడు తన మనస్సును ఊహా ప్రపంచములో మునిగి తేలుస్తూ వుంటుంది. తన భర్తకు ఏమీ తెలియదు. తన కూరకు యిద్దరు వ్యక్తులు వారి జీవితాంతము వర్కు తనయొక్క వియోగముచే కృశించుచూ జీవింప వలెను కదా అని కొంతసేపు అనుకుంది. ఏమైనది. సరియే గుండెరాయి చేస్కుంది. నిశ్చయమైనది. స్త్రీలు ఎంతకైనను సాహానులే కదా!

రాత్రి దాదాపు 1గం. అయింది. గదిలో ఇంకొక మంచం మీద పడుకున్న భర్తకు, చప్పుడు వినబడకుండా లేచింది. తన మంచం క్రిందవున్న నీటిని గ్లాసులోపోశి తనదగ్గర ఉన్న పొడికలిపి, నిట్టూర్పు విడిచి, కాగితంమీద ఏదో వ్రాశి, ఒక్కసారి అందరిని మనస్సులో తలచుకొని "అమ్మా, మాతా! యిదే నేను నీ దగ్గరకివస్తున్నా" అని అనుకొని ఆనీళ్ళుత్రాగింది. మేను వాల్చించి సుశీల 5 నిమిషములు పక్కమీద అటుయిటు దొర్లుతూ. కష్టపడుతూ వుంది. ఎంత కష్టపడ్డ బాధను పైకిరానివ్వలా. కాశేపు పూర్కుంది. ఇక ఆఖరుదశ వచ్చింది. ఒక్కసారి "అబ్బ" అనద్ని

మెల్లగా కళ్ళుమూశి నిద్రపోయింది. తన తల్లి దగ్గరకు వెళ్ళిజేరింది. యిప్పుడామె మనస్సులో యిదివరకు వున్న ఆలోచనలుగాని కష్టముగాని లేదు. అంతయు తీరిపోయింది. తన జీవితంలో ఎప్పుడూ ఎరుగని నిద్రపోయి తన తండ్రియొక్క హృదయంలో చిచ్చుపెట్టినదైంది. యిప్పుడు బాగు సుఖపడుతోంది.

తెల్లవారింది, భర్త లేచిపోయినాడు ఆమెను చూడకుండానే; ఎంతసేపటికి బైటికిరాలేదు సుశీల. తండ్రి వచ్చి చూచాడు. పక్కమీద సమాధిలో పడుకున్నట్లు పడుకుంది.

"సుశీలా, సుశీలా" అని చాలాసార్లు పిలిచాడు ఒళ్ళు కదిపిచూచాడు లేవలా. తనకు అంత అయోమయంగా ఉంది. ఒళ్ళు అంతా చమటపట్టి పిచ్చిఎత్తినట్లయింది. పక్క దగ్గిరబల్లమీద ఉన్న కాగితంతీశి చదివాడు.

నాయనగారూ,

నాకు యీలోకములో సుఖము లేకపోవుట వల్లనే నీప్రపంచము నుండి, విరమించుచున్నాను. నాకు నా జీవితంమీద అయిష్టత తోచినది. యిందెవ్వరి తప్పులేదు. ఎవ్వరిని ఏమనవలదు. నేను విషముత్రాగి యశువుల బాశితిని.

యిట్లు

సుశీల

అయ్యో, సుశీలా! పోతివా! మీ అమ్మను కలసుకొంటివా అని కేకవేశి అప్రయత్నంగా చేతిలో వుత్తరం జారవిడచి మూర్ఛపోయాడు కూతురు శవం మీదపడి. ఆ కేకకి అల్లుడు పరిగెత్తుకువచ్చి సుశీల అనుభవించే యావజ్జీవిత సౌఖ్యమునకు "జో"కొట్టి కాశేపు పడ్చాడు.

---

# రైతు పలుకులు

"కృషితో నాస్తి దుర్భిక్షం."

కర్రుమన్ను అయితే కాపుబ్రతుకును.

*　　*

గడ్డ గడ్డకూ పుట్టెడు నీళ్లు త్రాగినా, రెడ్డే సేద్యము చేయవలెను.

*　　*

పల్లం దున్నినవాడు, పల్లకీ యెక్కినవాడు వకటి.

*　　*

తొలకిరిని చెఱువు నిండినా, తొలిచూలి కొడుకు పుట్టినా లాభం.

*　　*

పెద్ద యింటి బొట్టె అయినా కావలెను, పెద్ద చెఱువు నీరు అయినా కావలెను.

*　　*

మడికిగట్టు. యింటికి గుట్టు మంచివి.

*　　*

మడిని బడ్డ నీరు, పైనబడ్డ దెబ్బ పోనేరవు.

*　　*

రెండేడ్ల యెండ మూడేండ్ల మురుగు వుండవు.

*　　*

కర్కాటక వర్షమునకు, కాడి మోపు తడియదు.

*　　*

ఆరుద్ర బిందిస్తే అరవై రోజులు వరుపు.

*　　*

పునర్వసు, పుష్యమి కార్తుల వర్షమునకు పూరేలి అడుగైన తడియదు.

*　　*

దగ్గర గుడికట్టితే దూరం వాన

*　　*

దూరం గుడికట్టితే దగ్గర వాన.

*　　*

చంద్ర పరివేషము, వర్ష యోగము.

— కె. జానకిరామయ్య.